
www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | బుధవారం 07, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 227 | పేజీలు: 08 | వెల: 5/-

## కాలుష్య నివారణకు ఈవీ పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): ఈవీ వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవీ పాలసీ కింద తయారీ దారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం మిగతా 2లో..

## వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

- కోట తెలంగాణ వారసత్వ సంపద
- సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



న్యూఢిల్లీ, జనవరి6(వార్త వేదిక సూర్య): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలోప్రస్తావించారు. దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసు కుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు మిగతా 2లో..



## రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ అవార్డు ప్రదానోత్సవానికి సీఎంకు ఆహ్వానం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి లేఖను అందజేసిన తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ నాయకులు

హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నల్లగొండ లోక్ మాజీ సభ్యులు రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి రావాలని తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించింది. ఈ మేరకు సి పి ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ అధ్యక్షులు, మాజీ ఎంఎల్ మిగతా 2లో..



## ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్..!

- మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి
- పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్
- కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?
- రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, ఏదుల పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

మహబూబ్‌నగర్,జనవరి6 (వార్త వేదిక సూర్య): పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు 90 శాతం పూర్తయ్యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. రూ.32 వేల కోట్ల పనులు మిగతా 2లో..

## ఏ సీఎం వచ్చినా రంగారెడ్డి జిల్లా భూములు అమ్ముతున్నారు

- జిల్లా వాసులు ప్రశ్నిస్తున్నారు.. సమాధానాలు తెలియక పోతున్నాం
- ఇలాగైతే జిల్లాలు ప్రజలు ఉద్యమిస్తారు
- ఇది సీరియస్ అశం
- శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



హైదరాబాద్: ముఖ్యమంత్రి ఎవరు వచ్చినా రంగారెడ్డి జిల్లాలోని భూములను అమ్ముతున్నారు తప్ప జిల్లా అభివృద్ధికి నిధులు అందించడం లేదని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ మిగతా 2లో..



## రేపటి తరాల భవిష్యత్తు కోసం.. ఈ నేల మనుగడ కోసమే
# హిల్ట్ పాలసీ

- రాబోయే తరాల కోసం మాద ప్రభుత్వం వేస్తున్న ఒక ఆరోగ్యకరమైన పునాది
- మన బిడ్డలకు మనమే 'బంగారు గిన్నె'లో విషం ఇచ్చి తాగమన్నట్టు ఉంటుంది
- మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి "క్లీన్ ఎన్విరాన్ మెంట్" మాత్రమే
- 'గ్రిడ్' పాలసీ పేరిట ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నించింది
- బీజేపీ నాయకులు అప్పుడు ఎక్కడికెళ్లారు?
- హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫార్మేషన్(హిల్ట్)పై శాసనసభలో మంత్రి శ్రీధర్ బాబు సుదీర్ఘ ప్రసంగం
- విపక్షాలపై వివరణాత్మక ఎదురుదాడి

మిగతా 7లో..

మన పిల్లల కోసం.. రేపటి తరాల భవిష్యత్తు కోసం, ఈ నేల మనుగడ కోసం తాము హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్ (హిల్ట్) పాలసీ పేరిట ఒక మార్పు వైపు మొదటి అడుగు వేశామని పరిశ్రమల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు తెలిపారు. భూమి వినియోగం మారుతోందని, పారిశ్రామిక ప్రాంతం కాస్తా నివాస ప్రాంతంగా మారుతోందని కేవలం రెవెన్యూ రికార్డుల కోణంలో మాత్రమే చూస్తున్నారు. 'కానీ నేను ఈ సభ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక విషయాన్ని స్పష్టం చేయదల్చుకున్నా. ఇది కేవలం భూ వినియోగ మార్పిడి కాదు, ఇది మన పిల్లల కోసం? రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఒక ఆరోగ్యకరమైన పునాది' అని శ్రీధర్‌బాబు పునరుద్ఘాటించారు.

## ర్యాంకులే చదువులకు కొలమానం కాదు

- పిల్లలపై ఒత్తిడి చేస్తే దుష్ప్రభావం
- విద్యార్థి ఆత్మహత్య నేపథ్యంలో పోలీసుల సూచన

హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): ఇటీవల బడికి వెళ్లేందుకు సిద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పడంతో అందుకు ఇష్టంలేని బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో జరిగింది. అయితే తల్లిదండ్రులు పిల్లపై ఒత్తిడి పెంచరాదని సైబరాబాద్ పోలీసులు




సూచించారు. ఇది తీవ్ర ప్రభావంచూపుతుందన్నారు. చదువుల ఒత్తిడితో ఇక జీవితంలో ఏమీ లేదననే రీతిలో విద్యార్థులు తమకు తాముగా మరణ శాసనం రాసుకుంటున్నారు. జీవితంలో పరీక్షలు అనేవి ఒక భాగం మాత్రమే అని.. పరీక్షలే జీవితం కాదు. కేవలం చదువే జీవితం కాదు. చదువు లేకున్నా విషయజ్ఞానాన్ని, హార్డ్ వర్క్, ప్యాషన్ ను నమ్మి ఎంతో మంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి.. చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివి అబ్రహాం లింకన్ అమెరికన్ ప్రెసిడెంట్ అయ్యారు. జీవితంలో పెద్దగా చదువు లేనప్పటికీ పట్టుదల, కృషి ఉంటే గొప్పవారు కావచ్చని శ్రీనివాస రామానుజన్, రజనీకాంత్, నవాజుద్దీన్ సిద్దికీ, మార్క్ ట్వెయిన్, స్టీవ్ జాబ్స్, షేక్ స్పియర్, మైఖేల్ ఫారడే, గ్రెగర్ మెండల్, విన్ స్టన్ చర్చిల్, మిగతా 2లో..

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

- పరిశ్రమలను మూసేసేలా ప్రభుత్వ విధానాలు
- బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను ఎందుకు బయట పెట్టలేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జీవో 27 చాలా వివాదాస్పదంగా ఉందని అన్నారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. మిగతా 2లో..




## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

- శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక

న్యూఢిల్లీ,జనవరి6(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటా హుటిన ఆస్పత్రిలో చేర్పించారు. మిగతా 2లో..



## సోయా కొనుగోళ్లపై ఆందోళన

- బిఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్
- స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు
- మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్

ఆదిలాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళ వారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మిగతా 2లో..

## యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

- ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్



హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ మిగతా 2లో..

## సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్: భట్టి



హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

32మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియ జరుగుతోంది. సింగరేణి ఆస్పత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం. విశ్రాంత ఉద్యోగులు అక్కడ మందులు అందించేలా చర్యలు చేపడతాం అని భట్టి విక్రమార్క తెలిపారు.



# ఎసిబికి చిక్కిన మరో లంచావతారం

## 50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్



కామారెడ్డి,జనవరి6(వార్త వేదిక సూర్య): కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్ ఏసీబీ వలలో చిక్కాడు. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్గా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాస్ రావుతో పాటు లంచం తీసుకోవడంతో మధ్యవర్తిగా వహించిన ప్రైవేట్ వ్యక్తి చినూరు అజయ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు.మండలానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని కోరగా అందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాలయంపై మాటు వేసి తహసీల్దార్ లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

## తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

# ర్యాంకులే చదువులకు కొలమానం కాదు

(మొదటి పేజీ తరువాయి)

అబ్రహం లింకన్, ఆల్బర్ట్ ఐన్ స్టీన్ తదితరులు నిరూపించారు. ర్యాంకులు, మార్కులు, తోటి విద్యార్థులతో పోలికలు.. ఇవన్నీ కలగలిపి విద్యార్థులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. బతకడం కోసం, విజ్ఞానం కోసం నేర్చుకోవాల్సిన చదువులు.. యువతను మానసిక ఒత్తిడికి గురి చేసి వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తుండడం బాధాకరం. ర్యాంకుల కోసం నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. దేశమంతటా వెలుగుచూస్తున్న విద్యార్థుల బలవన్మరణాలు సామాజిక రుగ్మతగా పరిణమిస్తున్నాయి. చదువు మనిషిని సంస్కరించాలి.. చదువు జీవన వికాసానికి ఉపయోగపడాలి కానీ జీవన వినాశనానికి కాదు. తంలోనైనా, ఆటలోనైనా గెలుపోటములు సహజం. ఓటమిని చూసి భయపడొద్దు.. అధైర్యపడొద్దు, క్రుంగిపోవద్దు. ఆత్మన్యూనత భావానికి లోనూ కావద్దు. అపజయం నుంచి నేర్చుకొని బౌన్స్ బ్యాక్ కావాలి. వైఫల్యాలే రేపటి విజయానికి బంగారు బాటలు).చరిత్రలో గొప్పగొప్ప వాళ్లంతా ఓటమి రుచి చూసిన వారే. ఓటమి ఎన్నో గెలుపు పాఠాలను నేర్పుతుంది. తాము ఎక్కడ తప్పు చేస్తున్నామని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మిక్కీమౌస్ క్యారెక్టర్ సృష్టికర్త వాల్ట్ డిస్నీ, అబ్రహం లింకన్, బల్బు కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్, టెలిఫోన్ కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్, విమానాన్ని కనిపెట్టిన రైట్ బ్రదర్స్, పర్వతారోహకుడు టెంజింగ్ నార్గే తదితరులందరూ ఓటమిని ఒప్పుకోలేదు.. మళ్లీ మళ్లీ ప్రయత్నించి తాము అనుకున్న లక్ష్యాలను సాధించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్లాలి. భవిష్యత్తు గురించి ప్రణాళికలు రచించుకోవాలి. మనం ఎంచుకున్న రంగంలో ఎదివరకే విజయం సాధించిన వారి సూచనలు తీసుకోవాలి.

# ఏ సీఎం వచ్చినా రంగారెడ్డి జిల్లా భూములు అమ్ముతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శాసన మండలిలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అధ్యక్షతన సాగిన ప్రత్యేక ప్రస్తావన లలో ఆయన ఈ విషయం ప్రస్తావించారు. నాడు ఎన్టీ రామారావు మొదలు చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్, ఇలా ముఖ్యమంత్రి ఎవరైనా రంగారెడ్డి జిల్లాలోని చాలా భూములను వేలాది కోట్లకు అమ్మి సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచేందుకు సదరు నిధులను వినియోగించారని చెప్పారు.

ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల కోసం, ప్రభుత్వాన్ని నిర్వహించడం కోసం రంగారెడ్డి జిల్లా భూములను అమ్మిన జిల్లాకు మాత్రం అందవలసిన స్థాయిలో నిధులు అంద లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన తనను, తమలాంటి నాయకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన వివరించారు.

ప్రభుత్వం ప్రభుత్వం విలువైన రంగారెడ్డి జిల్లా అమ్ముకుంటున్న సందర్భంలో జిల్లా అభివృద్ధికి 20% లేదా 30% ఎంత ఇస్తారో పేర్కొని ఆ నిధులను జిల్లా అభివృద్ధికి వినియోగించేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాకు చెందిన భూములను కూడా అమ్మారని ఎకరాకు 150 కోట్ల పై మాటే పలికాయని ఇలా అమ్ముతున్న నిధులలో జిల్లాకు వాటా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని, నాయకులను ప్రశ్నిస్తున్నారని, తాము సమాధానం చెప్పలేక పోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాగైతే భవిష్యత్తులో జిల్లాలో ప్రజలు తిరగబడి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని తీసుకొచ్చే పరిస్థితులు ఉన్నాయని మహేందర్ రెడ్డి వెల్లడించారు. కనీసం ఈ ప్రభుత్వమైనా రంగారెడ్డి జిల్లాలో అమ్ముతున్న భూముల ద్వారా వచ్చిన డబ్బులలో జిల్లా అభివృద్ధి కోసం కనీసం 40% కేటాయించాలని శాసన మండలి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకున్నట్లు మహేందర్ రెడ్డి చెప్పారు.

# హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

(మొదటి పేజీ తరువాయి)

జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు ఉండాలని జీవో 27లో ఉంది. అతితక్కువ ధరకు భూములు ఇచ్చారు. 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ఫార్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన భూములను ఫోర్త్ సిటీకి ఉపయోగిస్తున్నారు. ఆ భూములపై హైకోర్టు అఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగానీ పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఇది సరికాదన్నారు. భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,342 జీవోలు దాచి పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే.. 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని ఆరోపించారు.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

## అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం: మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యాసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# కాలుష్య నివారణకు ఈవీ పాలసీ అమలు

(మొదటి పేజీ తరువాయి)



శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు.

కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు





కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగాఉన్న సమయంలో అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్ట లేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ అవార్డు ప్రదానోత్సవానికి సిఎంకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

చాడ వెంకట రెడ్డి, కార్యదర్శి కందిమళ్ల ప్రతాప రెడ్డి, సభ్యులు రావి భారతి, కె.శ్రీనివాస్ రెడ్డి తదితరులు మంగళవారం శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఒక లేఖను అందజేశారు. రావి నారాయణ రెడ్డి రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ అవార్డును ఈ ఏడాది సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సదర్శన్ రెడ్డికి ఇవ్వాలని ట్రస్ట్ నిర్ణయించిందని ట్రస్ట్ అధ్యక్షులు చాడ వెంకట రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి వివరించారు. నిరంకుశ నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో ఒకరైన రావి నారాయణ రెడ్డి పోరాట స్ఫూర్తిని తరతరాలు స్మరించుకునే విధంగా ఆయన విగ్రహాన్ని ఎల్. బి నగర్ ఏర్పాటు చేయాలని, ఎల్.బి నగర్ (కొత్తపేట) నిర్మిస్తున్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ప్రభుత్వ ఆసుపత్రికి రావి నారాయణ రెడ్డి పేరు పెట్టాలని కందిమల్ల ప్రతాప్ రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ రావి నారాయణ రెడ్డి అవార్డు ప్రదానోత్సవానికి వస్తానని చెప్పినట్లు చాడ వెంకట రెడ్డి తెలిపారు.

# ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్..!

(మొదటి పేజీ తరువాయి)



బీఆర్ఎస్ పూర్తి చేసిందని తెలిపారు. రూ.27 వేల కోట్ల బిల్లులు చెల్లించామని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక తెలంగాణ నీటి లభ్యత గురించి తెలియజేశారని అన్నారు. ముందే అప్రమత్తమైతే తెలంగాణ నీటి వాటాను కోల్పోయేది కాదని అభిప్రాయపడ్డారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. జూరాల ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళ్లుండవని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. చరిత్రలో కాంగ్రెస్‌కు స్థానమే ఉండదని.. ఎప్పటికైనా చరిత్రలో నిలిచేది కేసీఆరే అని స్పష్టం చేశారు. దొంగ మాటలు, మోసాలతో ప్రజలను ముంచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో 24ను ఒకసారి చదువుకోవాలని సూచించారు. 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టును ఆపడమేంటని ఆయన ప్రశ్నించారు. తట్టెడు మట్టి తీయకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్దాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అనేక కేసులు వేసి ఏపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు సహకరించారని ఆరోపించారు. జూరాల నుంచి పాలమూరుకు నీళ్లు అంటేనే పెద్ద కుట్ర అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. తప్పుల తడకగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇచ్చారని విమర్శించారు. హరీశ్‌రావు పవర్‌ఫుల్ ప్రజెంటేషన్‌తో ఉత్తమ్‌కు పీపీటీతో సమాధానమిచ్చారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. కృష్ణా నది నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేసేందుకే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.అప్పుడైనా.. ఇప్పుడైనా కృష్ణా నీళ్లు పాలమూరుకు రాకుండా చేస్తున్నారని అన్నారు. నిజాం కాలంలోనే కృష్ణా నీటి కోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. తుంగభద్రలో నీటి పంపకాలపై 65 టీఎంసీల కోసం 1944లోనే ఒప్పందాలు జరిగాయని అన్నారు. భీమా ప్రాజెక్టును యాదగిరి జిల్లాలో మొదట ప్రతిపాదించారని, ఆలమట్టిని కూడా నిజాం కాలంలోనే ప్రతిపాదించారని తెలిపారు. పాలమూరుకు 174 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిజాం పలు ప్రాజెక్టులను నిర్మించారని పేర్కొన్నారు. కానీ నిజాం కాలంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులను నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తుచేశారు. అప్పటి నుంచే తెలంగాణకు అన్యాయం చేయడం ప్రారంభమైందని తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర కట్టాల్సిన శ్రీశైలం ప్రాజెక్టును 86 కిలోమీటర్ల కింద కట్టారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర ఆ ప్రాజెక్టు కట్టి ఉంటే గ్రావిటీ ద్వారా పాలమూరుకు నీళ్లు వచ్చేవని పేర్కొన్నారు. జల విద్యుత్ కోసం కట్టిన శ్రీశైలం నుంచి తెలుగుగంగ పేరుతో నీటిని తరలించారని అన్నారు. తెలుగుగంగ ద్వారా కడప, నెల్లూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని పేర్కొన్నారు. కృష్ణా నదిని మొత్తం మలుపుకు పోయేలా పోతిరెడ్డిపాడును చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం దరిదాపుల్లోకి రాకుండా చేసే కుట్ర అప్పుడు జరిగిందని.. ఇప్పుడు కూడా జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ లేవనెత్తిన అంశం అసాధ్యమని తెలిపారు.

# సోయా కొనుగోళ్లపై ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు.

జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరికొంతమంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతం గా ధర్నా చేస్తుంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

(మొదటి పేజీ తరువాయి)

**కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు. 12 ప్లాట్లు, 4 లగ్జరీ కార్లు, నగదు, బంగారం, షేర్లను సీజ్ చేసినట్లు వివరించారు.**

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు..

**- జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి**

మోత్కూరు, జనవరి 06(వార్త వేదిక సూర్య): యాసంగి పంటలకు సంబంధించి సరపడా యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఏలాంటి ఆందోళన చెందకుండా పంటకు సరిపడా యూరియాను సొసైటీ, ప్రైవేట్ డీలర్ల ద్వారా పట్టాదారు పాసుబుక్, ఆధార్ జిరాక్స్ లతో యూరియాను పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి పుణ్యాల వెంకటరమణారెడ్డి అన్నారు.



మంగళవారం నాడు మోత్కూరు మండలంలో వివిధ ఎరువుల దుకాణాలను యాప్ ద్వారా ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల డీలర్ల వద్ద రిజిస్టర్ లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి పాల్గొన్నారు.

## ఈ నెల 10, 11 తేదీలలో మోత్కూరులో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్ బాడ్మింటన్ క్యారమ్ క్రీడోత్సవాలు

మోత్కూరు/నల్లగొండ, జనవరి 06(వార్త వేదిక సూర్య): ఈనెల 10 , 11 తేదీలలో శ్రీ సత్య దేవా ఈవెంట్స్ మోత్కూరు వారి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్, బాడ్మింటన్, క్యారమ్ క్రీడోత్సవాలను మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు చేతరాశి వెంకన్న ,పురుగుల శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ హాజి కూరెళ్ళ ఇంద్రశేఖర్ లు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 10,000 రూపాయలు , ఫీల్డ్ రెండో బహుమతి 5000 రూపాయలు షీల్డ్ , మూడో బహుమతి 3000 రూపాయలు షీల్డ్ నాలుగో బహుమతి 2100 షీల్డ్ ప్రధానం చేయనున్నట్లు చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా షటిల్ బాడ్మింటన్, క్యారమ్ క్రీడా కారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మౌలాలి చిల్ల దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

రామన్నపేట, జనవరి 06(వార్త వేదిక సూర్య): రామన్నపేట మండల కేంద్రంలోని మౌలాలి చిల్ల దర్గా ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ముతవల్లి, ముజావర్ ఎండి జానీ పాషా ఇంటి నుండి గంధం ఊరేగింపు కార్యక్రమం ను ప్రారంభించి మౌలాలి దర్గాలో భక్తిశ్రద్ధలతో నైవేద్యంగా సమర్పించారు. స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ



కులమతాలకు అతీతంగా ప్రజలు ఐక్యమత్యంతో ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. గ్రామంలోని ప్రజలు సుఖ శాంతులతో ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ మోటెరమేష్, నాయకులు ఎండి జమీరుద్దీన్, వనం చంద్ర శేఖర్, జెల్ల వెంకటేశం, ఎండి అక్రమ్, ఎండి నాసర్, వార్డు సభ్యులు హరిబాబు, కొమ్ము శేఖర్, నూర్జహా అన్వర్, అంజద్ , కొమ్ము రామస్వామి, గొరిగే శేఖర్ , సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో శ్రమదానం చేసిన పాలకవర్గం

మోటకొండూరు,జనవరి 06(వార్త వేదిక సూర్య): పారిశుధ్య కార్యక్రమం శ్రమదానంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఆరెగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గంలో సర్పంచ్ పేరబోయిన దివ్య మకరజ్యోతి కార్తీక్ , ఉప సర్పంచ్ కొల్లూరి లత నాగరాజు , గ్రామ వార్డు సభ్యులు అంత పలు వీధులన్నీ శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి,వార్డు సభ్యులు బరిగెల వెంకటేష్, పల్లె భాస్కర్,మారేబోయిన పద్మ ,కొల్లూరి అంజనేయులు ,కొల్లూరి ఉప్పలమ్మ ,కొల్లూరి శ్రీహరి ,పేరబోయిన మాధురి ,మోటకొండూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ కొల్లూరి హరిబాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ట్రస్మ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

వలిగొండ, జనవరి 06(వార్త వేదిక సూర్య): వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రస్మ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కొరకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి మెజీషియన్ రామకృష్ణ కళ్ళకు గంతలు కట్టుకొనిసాయి గణేష్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీని స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ గౌడ్, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ ప్రారంభించారు. అనంతరం అవగాహన సదస్సులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సెల్ ఫోన్లతో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మైనర్ యువకులు మద్యం సేవించి డ్రైవింగ్ చేసి తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చరాదని వారుఅన్నారు. నేటి బాలలే రేపటి ఆదర్శ పౌరులుగా ఉండాలని పేర్కొన్నారు. మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇరుగు పొరుగు వారితో పాటు తమ తల్లిదండ్రులకు అక్కలకు, అన్నలకు భద్రతా నియమ నిబంధనలను సూచించి పాటించాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి, మాంటిసోరి కరస్పాండెంట్ కొండూరు బాలరాజు, వెల్వర్తి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి,కొంతం బిక్షపతి, గుర్నాథ్ పల్లి మల్లేశం, మల్లం వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు జి స్వామి రాజ్, జయరాణి, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# జి.రామ్ జి నాలుగు లేబర్ కోడ్, విత్తన చట్టాల బిల్లును వెంటనే రద్దు చేయాలి

**తె.వ్య.కా.స రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**

మోత్కూరు, జనవరి 06(వార్త వేదిక సూర్య): కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లతో పాటు జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లును వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరు పట్టణంలోని యూటిఎఫ్ కార్యాలయంలో లేబర్ కోడ్ లను, జి రామ్ జి చట్టం, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుం దన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం నాడు యూపీఏ ప్రభుత్వం తీసుక వచ్చిందని. ఈ చట్టం వల్ల గ్రామీణ పేదలు ఆర్థికంగా తమ కుటుంబ పోషణకు ఉపాధి లభించిందన్నారు.

ఈ చట్టం ద్వారా కరోనా కష్ట పరిస్థితులకు కూడా గ్రామీణ ప్రజలకు ఎంతో ఊరట కలిగిందని తెలిపారు. నిరుపేదలకు ఉపయోగపడే ఈ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రతో జి.రామ్.జి. చట్టాన్ని తెచ్చిందని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి సంక్షేమాన్ని రద్దుచేసి బడ పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు.. కార్పొరేట్లకు అనుకూలంగా విత్తన బిల్లును, విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందని దీని ద్వారా రైతాంగం పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు.. దేశంలో ఉన్న సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం,,మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి మోడీ ప్రభుత్వ విదానంగా మారిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టడానికి యాదాద్రి జిల్లా కేంద్రంలో ఈ నెల 19న వ్య. కా. సం. ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన సభ కు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ్మా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పోలినేని స్వామి రాయుడు, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, బిఆర్ఎస్ మండల పొన్నెబోయిన రమేష్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు దామ రోజు సత్యనారాయణ చారి వి.ఆర్.పి జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, ప్రజాసంఘాల నాయకులు కలిమెల నర్సయ్య, ఉయ్యాల అంజయ్య, యం.డి గాలిబ్ జిట్ట గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




# కొండగడపలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చర్యలు..

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు పాలాభిషేకం**

మోత్కూరు, జనవరి 06(వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకపోవడం వల్ల ప్రజలు త్రీవ ఇబ్బందులు గురవు తున్నారని ఇటీవల రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆ గ్రామస్తులు దృష్టికి తీసుకపోవడంతో మంగళవారం నుంచి కొండగడపలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగేలా చర్యలు మంత్రి ప్రభాకర్ గౌడ్ చర్యలు తీసుకున్నందుకు కొండగడప గ్రామస్తులు మంత్రి ప్రభాకర్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో కొండగడపలో అన్ని బస్సులు నిలుపుదల చేసేవారని గత 10 ఏళ్లుగా ఎక్స్ప్ ప్రెస్ బస్సులు ఆపడం లేదని తద్వారా తాము త్రీవ ఇబ్బందులకు ఎదుర్కొన్నామని తెలిపారు. మంగళవారం నుండి కొండగడప నుంచి వెళ్లే అన్ని బస్సులు నిలుపుదల చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ బస్సులను




ఆపాలను తాము రెండేళ్ల నుంచి తొర్రూరు, యాదగిరిగుట్ట, ఉప్పల్ బస్సు డిపో మేనేజర్ లకు తమ గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమ నాయకులు కొప్పుల శ్రీధర్ రెడ్డి పోరుబాటకు శ్రీకారం చుట్టారు. అనేక ఉద్యమాలు, వినతులపై మంత్రి ప్రభాకర్ గౌడ్, ఆర్టీసీ బస్ డిపో పనిచేస్తున్న దోర్నాల వేణు (ఓఎస్‌డి) సాను కూలంగా నిర్ణయం తీసుకున్నందుకు వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ దేవయ్య కొండగడప బస్టాప్ వద్ద ఉండి ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపి ఎస్.ఆర్ లలో నమోదు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు కొప్పుల శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు లెంకల వేణు, పొన్నగాని యాదగిరి, గ్రామస్తులు అంబటి విజయ్ కుమార్ గౌడ్, కస్తూరి వీరస్వామి, తొంట యాదగిరి, చల్లోజు నర్సింహ్మా చారి అంబటి లక్ష్మయ్య, చిలుక రాములు, లక్ష్మి, నర్సమ్మ నర్సింహ్మా చారి తదితరులు పాల్గొన్నారు.


# ప్రణాళిక లక్ష్యంతో ముందుకు సాగితేనే విజయం సాధించవచ్చు

**- ఎస్‌హెచ్.ఓ వెంకటేశ్వర్లు**

మోత్కూరు, జనవరి 06(వార్త వేదిక సూర్య): విద్యార్థి దశలోనే ఉన్నత ప్రణాళిక లక్ష్యంతో ముందుకు సాగితేనే విజయం సిద్ధిస్తుందని మోత్కూరు ఎస్ హెచ్ ఓ సి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు మత్తు పదార్థాల వల్ల అనర్థాలు మహిళల భద్రత తదితర విషయాలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ క్రమశిక్షణతో ముందుకు సాగితే జీవితంలో అపజయం అనేది ఉండదని,అది ఇంటర్మీడియట్ దశ తోనే సాధ్యమన్నారు. అనునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం జ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగించుకోవాలని, పుస్తక పఠనంతోనే మానసిక వికాసం సిద్ధిస్తుం దన్నారు. సైబర్ నేరాల పట్ల




అవగాహన పెంచుకోవడంతో పాటు ప్రతి ఒక్కరిని చైతన్యం చేయాలని కోరారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎం. పరశురాములు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కాడారు నర్సింహ్మా రెడ్డి స్టూడెంట్ కౌన్సిలర్ సి.హెచ్. లింగస్వామి యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ సి.హెచ్. అంజయ్య లెక్చరర్లు పి ఈశ్వరరావు, ఏ.ఎస్.ఐ వెంకన్న హెడ్ కానిస్టేబుల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా మలుపు-2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం అనిల్ చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల**

**ప్రజా సమస్యలపై నిరంతర పోరాటానికి ప్రజా మలుపు అంకితభావం**

కోరుట్ల, జనవరి 06(వార్త వేదిక సూర్య): కోరుట్ల పట్టణంలో ప్రజా మలుపు తెలుగు దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నం అనిల్ మాట్లాడుతూ,ప్రజా మలుపు పత్రిక ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, పాలకుల దృష్టికి తీసుకెళ్ల డంలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ, ప్రజా హక్కుల




పరిరక్షణలో ప్రజా మలుపు పత్రిక చేస్తున్న సేవలు అభినందనీయ మని అన్నారు. ప్రజా సమస్యలు, సామాన్యుల గళం, అణగారిన వర్గాల కష్టాలు నిరంతరం పత్రికలో ప్రతిబింబిస్తున్నాయని,



నిజాయితీగల జర్నలిజంతో ప్రజా మలుపు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల పక్షాన నిలబడి, నిర్భయంగా పోరాటం కొనసాగించాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ప్రజా మలుపు జిల్లా ప్రతినిధి హుస్సేన్,సీనియర్ రిపోర్టర్ నర్సయ్య,కత్తి రాజ్ శంకర్,మీర్జా ముక్రం బైగ్,శ్రీధర్,సుజాయిత్ అలీ తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కన్నపేగును గుళ్ళో వదిలించుకున్న కర్కశ కన్నతల్లి





**శిశువును అక్కున చేర్చుకుని, పెంచుకుంటా మరో తల్లి ఆక్రందన**

**భువనగిరి, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
తొమ్మిది మాసాలు మోసి కన్న శిశువును పుట్టిన కొన్ని గంటల్లోనే గుళ్ళో వదిలేసి పేగు బంధాన్ని వదిలించుకున్న ఓ కసాయి కన్నతల్లి ... ఒకవైపు , నవజాత శిశువును అక్కున చేర్చుకుని ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్య చికిత్స చేయించి బిడ్డను నాకు ఇవ్వండి పెంచుకుంటా అంటూ ఓ తల్లి పడ్డ ఆక్రందన.. మరొకవైపు చూపరులను ఆలోచింపజేసి, కంట తడి పెట్టించిన సంఘటన మంగళవారం భువనగిరి లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ భశ్వేశ్వర ఆలయం లో మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో అప్పుడే పుట్టి అమ్మ ఆదరణకు నోచుకోని ఓ పసిపాపను ఆలయ పూజారి ఆలయ ప్రాంగణంలో కనుగొని ,గ్రామ సర్పంచ్ కు సమాచారం అందించారు. గ్రామస్తులతో పాటు సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామానికి చెందిన యాకరి సంగీత, పసికూన ను అక్కున చేర్చుకుని అమ్మ లేని లోటును తీర్చింది. పాప పరిస్థితి బాగా లేకపోవడంతో, చలితో కుంచించుకు పోవడంతో తన భర్త పరమేష్ , ఆశావర్కర్ బాలమణి సాయంతో పాపను బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళింది . ఆసుపత్రి సిబ్బంది పాప బొడ్డు పేగు, మాయను తొలగించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం భువనగిరి జిల్లా ఆసుపత్రి కి పంపించారు. జిల్లా ఆసుపత్రి లో డాక్టర్లు పాపకు చికిత్స చేసారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, బాలల సంరక్షణ కమిటీల ఆదేశానుసారం పసి పాపకు మెరుగైన వైద్యం అందించడానికి హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రి కి పంపించారు. పిల్లలు లేని తనకు దేవుని గుళ్ళో పసి పాప దొరికిందని, ఆ పాపను పెంచుకుంటా, ఇప్పించండి అంటూ యాకరి సంగీత అధికారులను, డాక్టర్ల ను ప్రాధేయపడింది. చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని, తమ వంతు సాయం అందిస్తామని అధికారులు సంగీతకు నచ్చజెప్పారు.

**పసి పిల్లలపై పైశాచికత్వానికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి**

**- కొడారి వెంకటేష్.. బాలల హక్కుల పరిరక్షణ వేదిక**

నవజాత శిశువులను వదిలి వేయడం, చనిపోయిన శిశువులను దహణం చేయకుండా పారేయడం లాంటి పైశాచిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.మంగళవారం భువనగిరి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసి పాపను, ప్రాణాలు కాపాడిన పడమటి సోమారం గ్రామానికి చెందిన యాకరి సంగీత పరమేష్ దంపతులను, ఆశావర్కర్ బాలమణి లను ఆయన అభినందించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
భువనగిరి జిల్లా కేంద్రంలో ఆస్పత్రిలో "సర్కారు ఊయల" ను, అలాగే జిల్లా లోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో "సర్కారు ఊయల" ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# చింతల దామోదర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురై ఇప్పుడు చౌటుప్పల్‌లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న చౌటుప్పల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మంగళవారం ఆయన నివాసంలో కలిసి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చింతల దామోదర్ రెడ్డి నీ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దామోదర్ రెడ్డికి ఆరోగ్యపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభాకర్ రెడ్డి సూచించారు. మరియు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్, టౌన్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు



శ్రీనివాస్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, దయాకర్ చారి, మునుకుంట్ల శేఖర్, పోలోజు పరిపూర్ణ చారి సీనియర్ నాయకులు



తదితరులు పాల్గొన్నారు.



## బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా కర్నాటి సుధారాణి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
భూదాన్ పోచంపల్లికి చెందిన కర్నాటి సుధారాణి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని , అన్నారు.తన నియామకం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ ,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ,అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, తదితరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు .

## ప్రభుత్వ న్యాయవాదిగా ఎన్నికైన వాకిటి నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించిన చౌటుప్పల్ న్యాయవాది గట్టు మొగలయ్య ముదిరాజ్

**చౌటుప్పల్, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ పరిధి జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహారెడ్డి ని నియమించిన సందర్భంగా మంగళవారం రోజున వారి సగృహంలో చౌటుప్పల్ న్యాయ



వాది గట్టు మొగలయ్య ముదిరాజ్ స్నేహితులతో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ న్యాయవాది వృత్తి స్వీకరించిన ప్రతి ఒక్కరు గౌరవంగా, నిజాయితీగా ఉండాలని, కొన్ని కేసులలో తెలియని విష యాలను సీనియర్ న్యాయవాదుల సలహాలు తీసుకోవాలని,మా విధంగా కష్టపడి పనిచేసి భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలువేరు వెంకటేష్, గంగనమోని కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా
# అరవిందరాయుడు బాధ్యతలు స్వీకరణ

**మోత్కూరు: జనవరి 06 ( వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు మంగళ వారం నాడు ఇటీవల పదవీరమణ చేసిన మాజీ ప్రధానోపాధ్యాయులు తీపి రెడ్డి గోపాల్ రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అరవింద నాయుడు మాట్లాడుతూ మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లాలో అన్ని పాఠశాలలో కంటే అగ్రభాగాన ముందు ఉంచుతా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తొర్ర ఉప్పలయ్య, ధర్మారపు వెంకటయ్య, ఇండ్ల రాంప్రసాద్, బత్తిని రామకృష్ణ, అంజయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల గ్రంథాలయానికి
# కథల పుస్తకాలు అందజేత

**చౌటుప్పల్, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని లింగోజీగూడెం ఉన్నత పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు ఉచితంగా అందించడం అభినందనీయమని గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రముఖ



రచయిత, ఆంగ్ల ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి పాఠశాలకు వచ్చి తాను రాసిన బంతిపూలు, బహుమతి, మొలకలు, మాలిమివంటి పిల్లల కథల పుస్తకాలతో పాటు ఊగుతున్న ఉయ్యాల బాల గేయాల పుస్తకాలను ఉచితంగా అంద జేశారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో గ్రంథాలయాలను సరైన పద్ధతిలో పుస్తకాలను



చదవడం ద్వారా విద్యార్థులలో పఠనాశక్తి పెరగడమే కాకుండా లోకజ్ఞానం వస్తుందని అన్నారు. రచయిత బుచ్చి రెడ్డి మాట్లాడుతూ కథల పుస్తకాలు చదివించడం వల్ల విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరగడమే కాకుండా, నైతిక విలువలు, సమయస్ఫూర్తి, సృజనాత్మకమైన భావాలు ఏర్పడగలవని తెలిపారు. పుస్తక పఠనంతో పిల్లలలో మానసిక వికాసం కలుగుతుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, రమేష్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## జగిత్యాల జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు..
మెట్‌పల్లి కోరుట్ల మున్సిపాలిటీలో ఓటర్ లిస్టులో ఉన్న లోపాలు, అభ్యంత రాలపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు..పలు గ్రామాల్లో



తాగునీటి అవసరాల దృష్ట్యా కొత్త బోరింగ్లు మంజూరు చేయాలని కోరారు..మన ఊరు ? మనబడి నిధులు మంజూరు చేయాలని తెలిపారు..ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఈజీఎస్‌కు మార్చి, ఏ ఎస్ ఆర్ తండా, పాటిమీది తండాలలో గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణం చేపట్టాలని సూచించారు..ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని, అలాగే హెల్త్ సబ్ సెంటర్లకు సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేయాలని విన్నపం చేశారు.

## ఎల్‌ఐసి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్డిఎం సంధ్యారాణి

**వలిగొండ, జనవరి 06(వార్త వేదిక సూర్య):** లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ అఫ్ ఇండియా హైదరాబాద్ డివిజన్ సిటీ బ్రాంచ్ 19 తోటకూరి లింగస్వామి ఎల్ఐసి ఏజెంట్ ఎల్ఐసి క్యాలెండర్ ను హైదరాబాద్ డివిజన్ ఎస్ డి ఎం కే. సంధ్య రాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లో 24 లైఫ్



ఇన్సూరెన్స్ లు ఉన్నాయని, ఎల్ఐసి ఒకటి మాత్రమే భారత ప్రభుత్వం ఆధీనంలో ఉందని అన్నారు. ఎల్ఐసి మాత్రమే 100% భారతప్రభుత్వం గ్యారంటీ గల పాలసీలు , పెన్షన్ ప్లాన్స్, స్లిప్ , ఎండోమెంట్, చిల్డ్రన్స్ ప్లాన్, మనీ బ్యాక్ ప్లాన్స్ అన్నిరకముల పాలసీలు ఉన్నాయి. మిషన్ 2040 నాటికీ మన భారతదేశం లో ఉన్న ప్రతిపౌరునికి భారతీయ జీవిత బీమా ఉండేలా ప్రతి ఏజెంట్ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం. ఎం. ప్రసాదరావు , బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, ఏబీఎం నాగబాలరాజ్, ఏజెంట్ తోటకూరి లింగస్వామి పాల్గొన్నారు.

## ఆర్.పి.ఎస్. పే స్కేలు బకాయిలను విడుదల చేయాలి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల ఆర్పీఎస్ పే స్కేల్ను బకాయిల విడుదల చేయాలని టీజీఎస్ ఆర్టీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూదాన్ పోచంపల్లిలో సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో




ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థికపరమైన పెండింగ్ సమస్యలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రేషన్ కార్డు ఆసరా పింఛన్లు డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రికి విన్నవిస్తామని, ఈనెల 10న జరిగే రాష్ట్ర కమిటీ సమా వేశంలో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ మండల కమిటీ అధ్యక్షుడు సార బాలయ్య గౌడ్ , ముఖ్య సలహాదారుడు కే. ఎన్. రెడ్డి , రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## చిలకలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుదీప్‌తో కార్పొరేటర్ హేమ సామల సమావేశం

సికింద్రాబాద్, జనవరి 03 (వార్త వేదిక సూర్య):
చిలకలగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనుదీప్ ను మంగళవారం కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మర్యాద పూర్వకంగా కలిసి సమావేశమయ్యారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్ పరిధిలో ఉన్న అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేయాలని అదేవిధంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు నా వంతుగా కృషి చేస్తామని తెలిపారు అలాగే కాలేజీలలో లేదా పాఠశాలలో డ్రగ్స్ పై మరియు సైబర్ నేరాలై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు నా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు,బిఆర్ ఎస్ నాయకులు శైలెందర్, జాకీర్,కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## జలమండలి మేనేజర్ కుషాల్‌లో కార్పొరేటర్ హేమ సామల సమావేశం

సికింద్రాబాద్,జనవరి 03 (వార్త వేదిక సూర్య):
సీతాఫాల్మండి కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మంగళవారం జలమండలి మేనేజర్ కుషాల్ తో కలిసి ఆయనా కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... డివిజన్ పలు ప్రాంతాల్లో ఓవర్ ఫ్లో



అవుతున్న మరియు పాత వాటర్ లైన్ ఉన్న చోట కొత్త వాటర్ లైన్‌పైప్‌లు వేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## నార్సింగి సర్కిల్-45లో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):
గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ పరిధిలోని నార్సింగి సర్కిల్ 45లో గౌరవ కమిషనర్ సార్ మరియు డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ పరిధిలోని చెత్త పాయింట్లను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో పరిసరాల సౌందర్యం పెంచేలా సుందరంగా ముగ్గులు వేసి చెట్లను నాటారు. పరిశుభ్రమైన, హరిత వాతావరణాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా ఈ చర్యలు







చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఈ (ఎస్‌డబ్ల్యూ ఎం) నరేష్, ఏఈ (ఎస్‌డబ్ల్యూ ఎం) సంతోష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, శానిటేషన్ జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.








## మీ సమస్య - మా బాధ్యత: డాలర్ హిల్స్‌లో ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్న బి.ఆర్.ఎస్ నాయకులు

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):
డాలర్ హిల్స్ మరియు పాషా కాలనీ పరిసర ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) ఆధ్వర్యంలో "మీ సమస్య – మా బాధ్యత, ప్రజలతో – ప్రజల కోసం" కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది. స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ నాయకత్వంలో జరిగిన ఈ పర్యటనలో, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మరియు కార్మికులు పలు కీలక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. విద్య మరియు వైద్యం: స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, సామాన్యులకు నాణ్యమైన విద్య, వైద్యం అందకపోవడం దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక భారంతో కుటుంబ పోషణ కోసం ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు చిరు వ్యాపారాలు చేయాల్సి వస్తోందని వారు తెలిపారు. ఆటో డ్రైవర్ల సంక్షోభం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతిన్నదని ఆటో సోదరులు వివరించారు. ప్రైవేట్ ఫైనాన్సర్ల వడ్డీల నుండి విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని వారు ప్రాధేయపడ్డారు. గిగ్ వర్కర్ల రక్షణ :.చిన్న కంపెనీల్లో పనిచేసే




డెలివరీ బాయ్స్, ఇతర గిగ్ వర్కర్లకు ఇన్సూరెన్స్ మరియు పీఎఫ్ సౌకర్యాలు లేవని, పని ఒత్తిడి వల్ల వారు తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారని నాయకులు గుర్తించారు. వీరికి తక్షణమే ఈ.ఎస్.ఐ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. వేతన వివక్ష: నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్పెంటర్లు, రోజువారీ కూలీలకు సమాన వేతన చట్టం అమలు కావడం లేదని, ముఖ్యంగా మహిళా కూలీలకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని నాయకులు మండిపడ్డారు. అధికారులు స్పందించి పురుషులతో సమానంగా మహిళలకు వేతనాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళతో పాటు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, షేక్ ఆరిఫ్, సుమనళిని, సుమన్, దేవి ప్రియ, బిందు తదితరులు పాల్గొన్నారు. ప్రజల పక్షాన నిలబడి ఈ సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారు స్పష్టం చేశారు.

## ఆర్‌జీఐఏ ట్రాఫిక్ పోలీసుల కఠిన చర్యలు

**- 25 కేసుల్లో 58 వేల జరిమానా**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):
శంషాబాద్ పరిధిలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. జనవరి 6న నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 25 కేసులు నమోదు చేసి పరిష్కరించగా, రూ.58 వేల మేర జరిమానాలు విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురు వ్యక్తులను రాజేంద్రనగర్‌లోని పదవ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి ఎ. శోభ ఎదుట హాజరు పరచగా, వారికి కారాగార శిక్షలు మరియు సామాజిక సేవతో పాటు జరిమానాలు విధించారు. క్రాంతికుమార్‌కు రెండు రోజుల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా, రాజుకు మూడు రోజుల సాధారణ కారాగార



శిక్షతో పాటు రూ.2,500 జరిమానా, గంగబాబుకు ఒక రోజు సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.2,500 జరిమానా విధించారు. మహేష్‌కు ఒక రోజు సామాజిక సేవతో పాటు రూ.2,500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. అదనంగా మద్యం సేవించి వాహనం నడిపిన మరో 16 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేసి మొత్తం రూ.41 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఐదు కేసులు నమోదు చేసి రూ.7,500 జరిమానా విధించినట్లు వెల్లడించారు. రహదారి భద్రతను కాపాడటం, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడమే లక్ష్యంగా తమ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పౌరులందరూ తమ ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ తెలిపారు.

## రేవంత్ రెడ్డి అహంకారానికి అంతం లేదా?

**ముఖ్యమంత్రి వైఖరి ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు:**

**ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర ధ్వజం**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న నియంతృత్వ ధోరణిని, గిరిజనుల పట్ల ప్రదర్శిస్తున్న అమానుష వైఖరిని ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.

ఈ రోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ముఖ్య నేతలు మాట్లాడుతూ, రాష్ట్రంలో "ప్రజా పాలన" పేరుతో అరాచక పాలన సాగుతోందని మండిపడ్డారు. చట్టసభలో తోటి ప్రజాప్రతి నిధులను 'బాడిబేగాల'తో పోల్చడం ముఖ్యమంత్రి అహంకారానికి నిదర్శనం. లక్షలాది మంది ప్రజల ప్రతినిధులైన ఎమ్మెల్యేలను అవమానించడం అంటే, తెలంగాణ ప్రజలను అవమానించడమే. ముఖ్యమంత్రి తక్షణమే సభకు, ప్రజలకు బహిరంగ క్షమాపణ




చెప్పాలి.

**గిరిజనులపై అమానుషం – సీఎం సోదరుడి జులుం:**
మొయినాబాద్ మండలం పెద్ద మంగళారంలో 50 లంబాడీ కుటుంబాల ఇళ్లను కనికరం లేకుండా కూల్చివేయడం దారుణం. పట్టాలు ఉన్నా సరే, సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి అండతో గిరిజనులను రోడ్డుపైకి నెట్టడం హేయమైన చర్య. గర్భిణీలను, మహిళలను చూడకుండా పోలీసులు దాడి చేయడం, కులం పేరుతో దూషించడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయం. రక్షణ కల్పించే సిబ్బందిపైనే దాడులా?ముఖ్యమంత్రి తన భద్రతా సిబ్బందిపైనే చేయి చేసుకోవడం ఆయన అసహనానికి పరాకాష్ట. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సెక్యూరిటీ సిబ్బందిపై భౌతిక దాడులకు దిగడం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చు తోంది.

**కుప్పకూలిన విద్యావ్యవస్థ:**
సొంత జిల్లా నారాయణపేటలో విద్యార్థులకు కనీస బస్సు సౌకర్యం కల్పించలేని ప్రభుత్వం, రాజకీయ కక్ష సాధింపులపైనే దృష్టి పెట్టింది. విద్యార్థులు ప్రాణాలకు తెగించి ఆటోలకు వేలాడుతూ వెళ్తుంటే ముఖ్యమంత్రికి కనిపించడం లేదా? అని పార్టీ ప్రశ్నించింది.

## మున్సిపల్ ఓటర్ల జాబితా సవరణకు జనవరి 9 వరకు గడువు

**- రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):
రంగారెడ్డి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ?సవరణకు అవకాశం: ఓటర్ల జాబితాలో పేర్లు తప్పుగా ఉన్నా, ఒక వార్డుకు చెందిన ఓటర్లు పొరపాటున మరో వార్డులో ఉన్నా సవరణ కోరవచ్చు. ముఖ్యంగా చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాద్ నగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్ మున్సిపాలిటీల పరిధిలోని ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. దరఖాస్తు విధానం: అభ్యంతరాలు ఉన్నవారు సంబంధిత మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా దరఖాస్తు సమర్పించాలి.. ఈ సమావేశంలో బిజెపి తరపున చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, నారాయణ యాదవ్, పొన్నమోని మల్లేష్ యాదవ్, లక్ష్మీపతి తదితరులు పాల్గొని పలు సూచనలు చేశారు.



వార్డుల విభజనలో గందరగోళం లేకుండా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసమే ప్రభుత్వం ఈ సవరణ ప్రక్రియను చేపట్టింది.

కావున స్థానిక నాయకులు, ప్రజలు గడువులోగా స్పందించి జాబితాను సరిచూసు కోవాలని అధికారులు కోరారు.



## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిని కలిసిన పార్టీ శ్రేణులు

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 03 (వార్త వేదిక సూర్య):
రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని డివిజన్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ఆంగ్ల సంవత్సర శుభ సందర్భంగా ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ వార్డు మెంబర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న డైనమిక్ లీడర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ శ్రీకాంత్ రెడ్డి, మజార్ భాయ్, సి హెచ్. ప్రభుదాస్, మహమ్మద్ షకీల్ మరియు డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు


**దానం, కడియం లాంటి వారే చేరారు**

**తనకు మంత్రి పది ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం**

**మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి**

హైదరాబాద్,జనవరి6(వార్త వేదిక సూర్య): ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మార్చొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మొద్దం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూషన్ అయ్యేదన్నారు.









## నాంపల్లిలో ఘనంగా 'ప్రధాని సంసద్ ఖేల్' కార్యక్రమం నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం

**- నాంపల్లి మండల బిజెపి అధ్యక్షుడు దాచేపల్లి నరసింహ**

**నాంపల్లి, జనవరి 05 (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్ లో నాంపల్లి మండల బిజెపి అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులని మరియు ఉప సర్పంచ్‌లని వార్డు మెంబెర్స్‌ని



సన్మానించడం జరిగింది. నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ లాంటి అటలు మండలానికి ఒకటి నిర్వహించి గెలిచినా వారిని పార్లమెంట్ స్థాయిలో ఏంపిక చేస్తారు మొదటి,ద్వితీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ ఆటల ద్వారా యువకులలో నైపుణ్యం పెంపోందిచడానికి దోహద పడుతున్నారు.ఈ కార్యక్రమంలో పోగుల వెంకట్ రెడ్డి, ప్రధానకార్యదర్శిలు కాంతరెడ్డి, పాలగోని శ్రీకాంత్,గిరిబాబు,ఃఏజఓ మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, పానగంటి మహేష్, ప్రవీణ్ చారి,దేవేందర్, లింగోటం నరేష్,కామిశెట్టి శ్రీను, హరిసేటు, లక్షయ్య, నాంపల్లి శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ - నో పెట్రోల్


**నాంపల్లి భారత్ పెట్రోల్ బంకు సూపర్వైజర్ నాంపల్లి శివ**

**నాంపల్లి, జనవరి 05 (వార్త వేదిక సూర్య):** రోడ్డు భద్రత మరియు ప్రజల ప్రాణరక్షణను దృష్టిలో ఉంచుకుని నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని శ్రీరామ ఫిల్లింగ్ స్టేషన్ (భారత్ పెట్రోల్ బంక్) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై హెల్మెట్ లేని వాహనదారులకు పెట్రోల్ పోసేది లేదని బంక్ యాజమాన్యం స్పష్టం చేసింది.కఠిన అమలు హెల్మెట్ ధరించకుండా వచ్చే ఏ ఒక్క వాహన దారునికి పెట్రోల్ పోయకూడదని బంక్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోలీసు శాఖ జారీ చేసిన భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తామని బంక్ సూపర్వైజర్ నాంపల్లి శివ తెలిపారు. ప్రజల శ్రేయస్సే ముఖ్యం: "ప్రజల ప్రాణ రక్షణ మాకు అత్యంత ముఖ్యం. వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి మాకు సహకరించాలి" అని ఆయన మీడియా ముఖంగా కోరారు.



## వాహనదారులకు నాంపల్లి ఎస్ఐ కే.లింగారెడ్డి హెచ్చరిక

**నాంపల్లి, జనవరి 06(వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా నాంపల్లి మండల ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సబ్ ఇన్ స్పెక్టర్ (ఎస్ఐ) కే. లింగారెడ్డి గారు కీలక ఆదేశాలు జారీ చేశారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరం హెల్మెట్ లేకుండా వచ్చే వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని మండలంలోని పెట్రోల్ బంకు యజమానులకు ఎస్ఐ కఠిన ఆదేశాలు ఇచ్చారు. "నో హెల్మెట్ – నో పెట్రోల్" విధానాన్ని అమలు చేయాలని సూచించారు మీరు క్షేమంగా ఇంటికి వెళ్లాలి అన్నదే మా ప్రాధాన్యత. మీ ప్రాణాల రక్షణ కోసమే ఈ నిబంధనలు విధిస్తున్నాం అని ఎస్ఐ లింగారెడ్డి గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, ప్రయాణాల్లో జాగ్రత్తలు వహించాలని నాంపల్లి పోలీస్ శాఖ కోరుతోంది.



## జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోస్టర్ ఆవిష్కరణ

**గట్టుప్పల, జనవరి 05 (వార్త వేదిక సూర్య):** లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గట్టుప్పల మండల కేంద్రం లో 18 న జరిగే జిల్లా స్థాయి బాల్ బాడ్మింటన్ క్రీడల పోస్టర్ సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహా మంగళవారం ఆవిష్కరించారు . యూత్ అధ్యక్షులు దోర్నాల వినయ్ కుమార్ సభ్యులు బి సుభాష్, టి. తిరుమలేష్, ఎస్. భాస్కర్,డి. కుమారస్వామి. ఏ.భాస్కర్, కె. మల్లికార్జున్, ఎన్. వాసు, ఎన్.రాజు, .జి. సురేష్, ఆర్. గోపినాథ్, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









# నల్లగొండకు చేరుకున్న "జన జాగృతి యాత్ర-సైకిల్ రైడ్"

**నల్లగొండ,జనవరి 05 (వార్త వేదిక సూర్య):** ఏపీ & తెలంగాణ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా రంగ బ్యాంకుల పరిరక్షణ, సామాన్య ప్రజల ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన "జన జాగృతి యాత్ర - సైకిల్ రైడ్" విజయవంతంగా కొనసాగుతోంది. హైదరాబాద్ నుండి ఈరోజు మొదలైన ఈ యాత్ర నేడు చౌటుప్పల్ మీదగా నల్లగొండ చేరుకుంది, సుమారు 800 కిలోమీటర్లు, జిల్లా నుండి జిల్లా, ప్రజల మధ్యకు వెళ్లేలా కామ్రేడ్ ఉమా మహేష్ సైకిల్ రైడర్ నిర్వహిస్తున్న ఈ యాత్రలో భాగంగా ఈ రోజు సాయంత్రం 5.00గ.లకు నల్లగొండ లోని క్లాక్ టవర్ సెంటర్ కు యాత్ర చేరుకుంది.


ఈ సందర్భంగా ఏపీ & తెలంగాణ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య నాయకులు, నల్లగొండ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కత్తుల ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ..ప్రజా రంగ బ్యాంకులను బలహీనపరచే విధానాలకు వ్యతిరేకంగా, బ్యాంకింగ్ సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా,ప్రభుత్వ రంగా బ్యాంకులను ప్రైవేట్ పరం చేయకుండా, ఐ బి ఎ ఒప్పుకున్నా ఐదు రోజుల పని దినాలు అమలు అయ్యేలా, ఈ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

ఈ యాత్రకు ప్రజల నుంచి, ఉద్యోగుల నుంచి లభిస్తున్న విశేష స్పందన ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు ఎ.రాజశేఖర్, గణపతి యాదయ్య, రాజు, ఆంజనేయులు ప్రియాంక, సంధ్య, హేమ, ఎం.స్వామి, శ్రీనివాస్, ప్రవీణ్, నాగార్జున, యాదగిరి, రఫీ, మరియు రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుంచి 'నో హెల్మెట్ - నో పెట్రోల్' నిబంధన అమలు

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**నల్లగొండ,జనవరి 05 (వార్త వేదిక సూర్య):**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు, నేటి నుంచి (బుధవారం) నల్గొండ జిల్లా వ్యాప్తంగా 'నో హెల్మెట్ – నో పెట్రోల్ ' నిబంధనను అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని,ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన



స్పష్టం చేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవుతుం దని, అందరూ చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటించి తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది.




# తెలంగాణను మోసం చేసిన రాహుల్ గాంధీని నడిబజార్లో ఉరితీయాలి

- రేవంత్ రెడ్డికి మూటలు మోయడం తప్ప ఏం తెలవదు
- రాహుల్, రేవంత్ లు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారు
- నదులపై, తెలంగాణపై కనీస అవగాహన లేని రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి చెప్పు ధూళితో సమానం
- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ ఘనంగా నిర్వహించారు. జనగామ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించిన సర్పంచులను సన్మానించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ఏమీ తెలియదని, ఆయనకు కేవలం మూటలు మోయడం తప్ప వేరే ఏమీ రాదని ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన రాహుల్ గాంధీని, నిరుద్యోగులను నమ్మించి వంచించినందుకు నడిబజార్లో ఉరితీయాలని ఘాటుగా విమర్శించారు.

మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రికి ఏం తెలవదు.. మూటలు మోసుడు తప్ప ఇంకేమీ తెలవదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణను 60 సంవత్సరాల పాటు రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ పార్టీ అనే విషయం మర్చిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. 60 సంవత్సరాల కాంగ్రెస్ దుర్మార్గాన్ని, తెలంగాణకు చేసిన ద్రోహాన్ని తన దీక్షతో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ సాధించిన కేసీఆర్ పైన అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

కేసీఆర్‌ను ఉరివేయాలి అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మరోసారి ప్రస్తావించిన కేటీఆర్, రేవంత్ రెడ్డి భాషలోనే మరోసారి సమాధానం ఇచ్చారు. ఇంటింటికి నీళ్లు ఇచ్చినందుకు, అమ్మలక్కలకు ఆసరా పెన్షన్లు ఇచ్చినందుకు, ముసలివారికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పెన్షన్‌ను 10 రెట్లు పెంచినందుకు, రైతన్నలకు రైతుబంధు ఇచ్చినందుకు, రైతు భీమా ఇచ్చినందుకు, సాగునీటి ప్రాజెక్టులు కట్టి దేశంలోనే పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిపినందుకు, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు కేసీఆర్‌కు ఉరివేయాలని రేవంత్ రెడ్డి అంటున్నాడా అని కేటీఆర్ ప్రశ్నించారు.

వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసం చేశాడని ఆరోపించారు. మరి రాహుల్ గాంధీ అనే హౌలా గాడిని నడిబజార్లో ఉరి తీయాలని వ్యాఖ్యానించారు.మొదటి సంవత్సరమే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రాహుల్ గాంధీ అనే హౌలా గాడి మాటలు విని ప్రతి ఒక్క నిరుద్యోగి విద్యార్థులు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించారని అన్నారు. చదువుకున్న విద్యార్థులను, నిరుద్యోగులను మోసగారి మాటలతో రెచ్చగొట్టిన రాహుల్ గాంధీ అనే హౌలాగాడిని ఉరితీయాలని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఎకరానికి రైతుబంధు 15,000 ఇస్తానని, రైతులతో పాటు కౌలుదారులకు రైతుబంధు ఇస్తానని, ప్రతి పంటకు 500 రూపాయలు అదనపు బోనస్ చెల్లిస్తానని చెప్పి కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఆడబిడ్డలకు బతుకమ్మ చీర పెట్టే ముఖం లేని రేవంత్ రెడ్డి, ఆడబిడ్డలకు నెలకు 2500 ఇవ్వలేని రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తానని అంటున్నాడని విమర్శించారు. కనీసం తులం బంగారం అయినా ఆడబిడ్డలకు ఇచ్చారా అని ప్రశ్నిస్తూ, రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలు పుస్తెలతాడు తాకట్టు పెట్టి బతికే పరిస్థితి వచ్చిందని అన్నారు.

నదులపై, తెలంగాణపై కనీస అవగాహన లేని హౌలా గాడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసీఆర్‌కు నీళ్ల గురించి రేవంత్ రెడ్డి పాఠాలు చెప్తున్నాడని ఎద్దేవా చేశారు. గోదావరి ఎక్కడుందో రేవంత్‌కు తెలియదని, భాక్రా నంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్తున్నాడని వ్యాఖ్యానించారు.

తెలంగాణను 60 ఏళ్ల పాటు రాచిరంపాన పెట్టిన కాంగ్రెస్ చరిత్రను మర్చిపోయి రేవంత్ మాట్లాడుతున్నారని, ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌పై అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని మండిపడ్డారు. కేసీఆర్‌ను ఉరితీయాలన్న రేవంత్ వ్యాఖ్యలకు కేటీఆర్ తనదైన శైలిలో సమాధానమిస్తూ.. ఇంటింటికీ నీళ్లు ఇచ్చినందుకు, పెన్షన్లు పదింతలు పెంచినందుకు, రైతుబంధు, రైతుబీమా ఇచ్చి వ్యవసాయంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపినందుకు కేసీఆర్‌ను ఉరితీయాలా అని ప్రశ్నించారు.

రైతుబంధు ?15,000 ఇస్తామని, కౌలుదారులను ఆదుకుంటామని, క్వింటాల్‌కు ?500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పూర్తిగా మోసం చేసిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు ఇచ్చే ముఖం లేని రేవంత్ రెడ్డి, నెలకు ?2,500 ఇవ్వలేక పోతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాననడం హాస్యాస్పదమని, నేడు ఆడబిడ్డలు పుస్తెల తాడు తాకట్టు పెట్టే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేని రేవంత్ రెడ్డికి నదుల గురించి, ప్రాజెక్టుల గురించి ఏమీ తెలియదని, గోదావరి ఎక్కడ ఉందో తెలియక భాక్రా నంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తన సొంత సెక్యూరిటీ సిబ్బందిని కొడుతున్నారని, ఆయన పిచ్చి ముదిరి త్వరలోనే ప్రజలను కరిచే ప్రమాదం ఉంది కాబట్టి కట్టేయమని ఆయన భార్య గీతకు చెప్పామన్నారు.

ముఖ్యమంత్రి అయ్యాక కూడా తన చదువుపై రేవంత్ ఏడవడం ఎందుకో అర్థం కావడం లేదని, తల్లిదండ్రులు చదువుకోమని పంపిస్తే లంగా పనులు చేస్తూ పెయింటింగులు వేసుకున్న రేవంత్ తప్పుకు తనను బాధ్యుడిని చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని, రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి చెప్పు ధూళితో సమానమని కేటీఆర్ హెచ్చరించారు.

కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్ ఆగమాగం అవుతున్నాడని, ఒకవేళ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్‌కు అక్కడే గుండె ఆగి చస్తాడని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ప్రజలను మోసం చేయడం తప్ప ఏమీ లేదని, రైతులు యూరియా కోసం చలిలో ఎదురుచూసే దుస్థితి మళ్ళీ వచ్చిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాత రోజులు తెస్తామని చెప్పి, ఆనాటి 'రాబందుల కాలాన్ని' మళ్ళీ తెచ్చారని, అందుకే గ్రామాల్లో ప్రజలు ఆయనను నోటికొచ్చినట్లు తిడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ ఘనంగా నిర్వహించారు. జనగామ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున విజయం సాధించిన సర్పంచులను సన్మానించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సభలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్య, నన్నపనేని నరేందర్ మరియు బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరైన ఈ వేదికపై కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడి గెలిచిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు తెలిపారు.

వరంగల్, జనగామ ప్రాంతాల్లో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలుపొందడం హర్షణీయమని, జనగామ ర్యాలీ చూస్తుంటే కేసీఆర్ గారు మరోసారి ముఖ్యమంత్రి అయ్యారనిపించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూసి కొడుతున్న చప్పట్లు చూస్తుంటే సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా తనకు కాళోజీ మాటలు గుర్తొస్తున్నాయని భావోద్వేగంగా మాట్లాడారు.

కేసీఆర్ ఎప్పుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. ఇదే క్రమంలో కడియం శ్రీహరిపై విమర్శలు చేస్తూ.. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకపోయినా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి ఆయన రేవంత్ రెడ్డితో కలిశారని మండిపడ్డారు.

తమకు నిబద్ధత కలిగిన కార్యకర్తలు ఉన్నారని, వారి కృషితోనే 150 మంది సర్పంచులు గెలిచారని కొనియాడారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి వంటి వీరులు పుట్టిన ఈ గడ్డపై బీఆర్ఎస్ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే పట్టుదలతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు.

కారు గుర్తు కనిపిస్తే కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న బలమైన ఆలోచనతోనే ప్రజలు ఓటు వేసి గెలిపించుకున్నారని, భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుదామని కేటీఆర్ స్పష్టం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# తెలంగాణలో 'గల్లీ రౌడీయిజం'!

**- సీఎం రేవంత్ రెడ్డి అరాచక బాషపై రాహుల్‌కి డాక్టర్ శ్రవణ్ కుమార్ దాసోజు బహిరంగ లేఖ**



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న అరాచక, అప్రజాస్వామిక పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ కుమార్ దాసోజు విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ కి రాసిన సుదీర్ఘ బహిరంగ లేఖలో, తెలంగాణలో నెలకొన్న "నైతిక, రాజ్యాంగ సంక్షోభాన్ని" ఆయన ఎండగట్టారు. ఢిల్లీలో రాజ్యాంగం పట్టుకుని 'మొహబ్బత్ కీ దుకాణ్' (ప్రేమ దుకాణం) అని మాట్లాడే రాహుల్ కి, తెలంగాణలో రేవంత్ రెడ్డి తెరిచిన 'బూతుల కబేళా' కనిపిస్తలేదా? అని ఆయన నిలదీశారు.

**లేఖలోని ప్రధాన అంశాలు**

రాజ్యాంగ నైతికతపై దాడి: ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీ సాక్షిగా, ప్రతిపక్ష నాయకులను "బడవ" అని అత్యంత హేయంగా సంబోధించడం రేవంత్ రెడ్డి అరాచకత్వానికి పరాకాష్ఠ అని శ్రవణ్ మండిపడ్డారు. ఇది కేవలం ఒక పదం కాదు, తెలంగాణ సమాజంపై జరిగిన దాడి అని ఆయన పేర్కొన్నారు.

**కసాయి భాష - అరాచక పాలన:** ముఖ్యమంత్రి హోదాలో ఉండి "తోలు తీస్తా", "పేగులు మెడలో వేసుకుంటా" అంటూ సర్పంచులను, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడం ఒక ముఖ్యమంత్రికి తగునా? అని ప్రశ్నించారు. పాలనలో సంస్కారం పోయి, గల్లీ రౌడీల భాష రాజ్యమేలుతోందని మండిపడ్డారు.

**భావి తరాల భవిష్యత్తుపై దెబ్బ:** చిన్నారుల ముందే మాజీ ముఖ్యమంత్రిపై అత్యంత అసభ్య పదజాలంతో విరుచుకు పడటం ద్వారా, రేవంత్ రెడ్డి భావి తరాలకు ఏం సందేశం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ సంస్కృతినే కలుషితం చేస్తోందని విమర్శించారు.

**'మార్పు' అంటే ఇదేనా?:** తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చిన 'మార్పు' కేవలం "ఆర్ఆర్ ట్యాక్స్" వసూళ్లు, బ్రోకర్ల రాజ్యం, అదానీ వంటి కార్పొరేట్ల కోసం ఆదివాసీ రైతులపై దాడులు చేయడమేనా? అని ఎద్దేవా చేశారు. గాంధేయ విలువలను తుంగలో తొక్కి, గల్లీ భాషను పాలనగా మార్చడమేనా కాంగ్రెస్ సిద్ధాంతం? అని నిలదీశారు.

**రాహుల్‌కి అల్టిమేటం:** రేవంత్ రెడ్డి అరాచక ప్రవర్తనపై రాహుల్ మౌనం వహించడం అంటే, ఆయన చేస్తున్న పాపాల్లో భాగస్వామి కావడమేనని శ్రవణ్ స్పష్టం చేశారు. మీరు చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన లేకపోతే.. తెలంగాణ ప్రజలు ఇచ్చే తీర్పు కేవలం రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పతనానికి నాంది పలుకుతుందని హెచ్చరించారు. "ప్రజాస్వామ్యం ఓపికగా ఉండవచ్చు, కానీ అది దేన్నీ మర్చిపోదు," అని పేర్కొంటూ, తక్షణమే రేవంత్ రెడ్డిని నియంత్రించి, తెలంగాణలో ప్రజాస్వామ్య గౌరవాన్ని పునరుద్ధరించాలని డాక్టర్ శ్రవణ్ కుమార్ దాసోజు డిమాండ్ చేశారు.

# రేపటి తరాల భవిష్యత్తు కోసం..
# ఈ నేల మనుగడ కోసమే హిల్ట్ పాలసీ

- రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఒక ఆరోగ్యకరమైన పునాది
- మన బిడ్డలకు మనమే 'బంగారు గిన్నె'లో విషం ఇచ్చి తాగమన్నట్టు ఉంటుంది
- మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి "క్లీన్ ఎన్విరాన్ మెంట్" మాత్రమే
- 'గ్రిడ్' పాలసీ పేరిట ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నించింది
- బీజేపీ నాయకులు అప్పుడు ఎక్కడికెళ్లారు?
- హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫార్మేషన్(హిల్ట్)పై శాసనసభలో మంత్రి శ్రీధర్ బాబు సుదీర్ఘ ప్రసంగం
- విపక్షాలపై వివరణాత్మక ఎదురుదాడి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఈ భూమి మీద పుట్టిన ప్రతి జీవికి ప్రాథమిక హక్కులైన గాలిని, నీటిని, ఆహారాన్ని కూడా స్వచ్ఛంగా అందించలేని ఒక అసమర్థ నాగరికతలో ఉన్నామనే చేదు నిజాన్ని మనం గుర్తించడం లేదు. మనం అభివృద్ధి గురించి ఇప్పుడు గొప్పగా మాట్లాడుకుంటున్నాం. తప్పేం లేదు. కానీ... 'డెవలప్మెంట్ ' పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసం గురించి మనం ఒక్క నిమిషమైనా ఆలోచిస్తున్నామా..?

మన పిల్లల పేరు మీద కోట్ల ఆస్తులు కూడబెట్టొచ్చు. పెద్ద పెద్ద బిల్డింగ్స్ కట్టించొచ్చు. కానీ వారు పీల్చే గాలి కలుషితమైతే, వారు తాగే నీరు విషతుల్యం అయితే, ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటి..? మనం వారసత్వంగా ఇచ్చిన సంపద వారి ప్రాణాలను కాపాడుతుందా? ఇది ఎలా ఉందంటే... మన బిడ్డలకు మనమే 'బంగారు గిన్నె'లో 'విషం' ఇచ్చి తాగమన్నట్టు ఉంటుంది. అవునా... కాదా...?

డబ్బు... సంపద... ఈరోజు ఉంటుంది, రేపు పోతుంది. కానీ... ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదు. మన పిల్లలు... వారి పిల్లలు... ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలంటే వారికి మనం ఇచ్చే అతిపెద్ద బహుమతి "క్లీన్ ఎన్విరాన్ మెంట్" మాత్రమే.

'ఏదో చోటు' మనం నిలబడ్డ ఈ పోరాటాల పురిటిగడ్డ 'తెలంగాణ' ఎందుకు కాకూడదు..? ఆ "ఎప్పుడో ఒకప్పుడు"... ఇప్పుడే ఎందుకు కాకూడదు? అందుకే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా ప్రభుత్వం ఆ చారిత్రక బాధ్యతను భుజానికెత్తుకుంది. మన పిల్లల కోసం... రేపటి తరాల భవిష్యత్తు కోసం, ఈ నేల మనుగడ కోసం మేము 'హిల్ట్ ' పాలసీ పేరిట ఓ చారిత్రాత్మక మార్పు వైపు మొదటి అడుగు వేశాం. అయినా సరే... కొందరు కావాలని ఈ పాలసీలో ఏదో మతలబు ఉందంటూ మాపై విమర్శలు చేస్తున్నారు.

చాలా మంది దీనిని కేవలం ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ ' గా మాత్రమే చూస్తున్నారు. 'భూమి వినియోగం మారుతోంది, పారిశ్రామిక ప్రాంతం కాస్తా నివాస ప్రాంతంగా మారుతోంది' అని కేవలం రెవెన్యూ రికార్డుల కోణంలో మాత్రమే చూస్తున్నారు. కానీ నేను ఈ సభ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలకు... రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఓ విషయాన్ని స్పష్టం చేయదల్చుకున్నా. ఇది కేవలం 'చేంజ్ అఫ్ ల్యాండ్ యూస్ ' కాదు, ఇది మన పిల్లల కోసం... రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఒక 'ఆరోగ్యకరమైన పునాది'.

ఈ పాలసీ ద్వారా రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేర్పులు చేయడం కాదు మా ఉద్దేశం. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి మన పిల్లలకు... రేపటి తరాలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు స్వచ్ఛమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం.

1970వ దశకంలో ఐ డి పి ఎల్ రాకతో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలయ్యింది. ఆనాడు బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల, చర్లపల్లి వంటి ప్రాంతాలను కేవలం పరిశ్రమల కోసమే "ప్రత్యేక జోన్లు" గా కేటాయించారు. అప్పట్లో ఇవి నగరం చివర, జనావాసాలకు కిలోమీటర్ల దూరంలో, నిర్మానుష్యమైన ప్రాంతాల్లో ఉండేవి. ఆనాడు అక్కడ పరిశ్రమలు ఉండటం వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ముప్పు ఉండేది కాదు.

కానీ... ఈ 50 ఏళ్లలో ఏం జరిగింది? హైదరాబాద్ నగరం మనం ఊహించని విధంగా, ప్రపంచపటంలో ఒక మహా నగరంగా విస్తరించింది. ఒకప్పుడు ఎక్కడో "అవుట్ స్కర్ట్స్" లో ఉన్న ఈ పారిశ్రామిక ప్రాంతాలు, నేడు నగరానికి "నడిబొడ్డు" గా మారిపోయాయి. అంటే, అప్పట్లో పరిశ్రమల కోసం కేటాయించిన చోట... నేడు లక్షలాది కుటుంబాలు నివసించే రెసిడెన్షియల్ కాలనీలు వెలిశాయి.

నాడు ఫ్యాక్టరీకి, మన ఇంటికి మధ్య కిలోమీటర్ల దూరం ఉండేది. నేడు ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్మెంట్ ఉంది. చిమ్నీ నుంచి వచ్చే విషపూరిత పొగ గాలిలో కలిసిపోయే అవకాశం లేకుండా, నేరుగా బెడ్ రూమ్‌లోకి ప్రవేశిస్తోంది. ఓవైపు నివాస గృహాలు, మరోవైపు పరిశ్రమలు. ఈ రెండింటి మధ్య 'బఫర్ జోన్' అంటూ లేకుండా పోయింది... ఓ రకంగా చెప్పాలంటే... ఇది కేవలం ప్లానింగ్ లోపం కాదు అధ్యక్షా, శాస్త్రీయంగా ఒక పెను ప్రమాదానికి బహిరంగ ఆహ్వానం పలకడమే.

భోపాల్ గ్యాస్ లీకేజీ ఘటన? నివాస ప్రాంతాల మధ్య పరిశ్రమలు ఉంటే ఏమవుతుంది..? అనే ప్రశ్నకు సజీవ సాక్ష్యం. విశాఖపట్నం ఎల్జీ పాలిమర్స్ ఘటనలో నివాసాలు మరియు పరిశ్రమల మధ్య 'బఫర్ జోన్ ' లేకపోవడం వల్ల ప్రజలు రోడ్లపై పక్షుల్లా రాలిపోయారు.

జపాన్‌లో పారిశ్రామిక వ్యర్థాలు నీటిలో కలవడం వల్ల ఒక తరం మొత్తం నరాల వ్యాధులతో అంగవైకల్యానికి గురైంది. హైదరాబాద్ పారిశ్రామిక బెల్ట్‌లలో భూగర్భ జలాల పరిస్థితి దీనికి ఏమాత్రం తక్కువ లేదు.

నగరంలోని చాలా ఇండస్ట్రియల్ ఏరియాల్లోని భూగర్భ జలాల్లో ప్రమాదకరమైన'హెవీ మెటల్స్' స్థాయిలు ఉండాల్సిన దాని కంటే 1000% ఎక్కువగా ఉన్నాయి. పారిశ్రామిక రసాయన వ్యర్థాలే ఈ దుస్థితికి కారణమని, దీనివల్ల రాబోయే తరాల్లో 'జెనెటిక్ మ్యుటేషన్స్' వచ్చే ప్రమాదముందని ఇప్పటికే పలు సైంటిఫిక్ స్టడీస్ తేల్చాయి.



ఇప్పటికీ మనం మేల్కొకపోతే ఈరోజు కాకపోయినా ఏదో ఒక రోజు 'హైదరాబాద్' కూడా ఢిల్లీలా మారడం ఖాయం. దానికి ఎంతో దూరం లేదని... ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తే స్పష్టమవుతోంది. అప్పుడు ప్రతి ఇల్లూ ఒక ఆసుపత్రి అవుతుంది. పిల్లలకు బొమ్మలు, బుక్స్ కొనిపించినట్లుగానే నెబ్యులైజర్లు, ఇన్‌హేలర్లు కూడా తప్పనిసరిగా కొనివ్వాల్సి వస్తోంది. అవునా... కాదా..? ఇక్కడున్న సభ్యులు రాజకీయాలను పక్కన పెట్టి ఒక్కసారి ఆలోచించండి.

1952లో లండన్ నగరం ఒక భయంకరమైన 'గ్రేట్ స్మోగ్' ను చవిచూసింది. అయిదు రోజుల్లోనే వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అప్పుడు ఆ దేశం మేల్కొని, ప్రపంచంలోనే మొట్టమొదటి 'క్లీన్ ఎయిర్ యాక్ట్'ను తీసుకొచ్చింది. ఆ చట్టం ద్వారా నగర నడిబొడ్డున ఉన్న భారీ పరిశ్రమలను నగరం వెలుపలకు తరలించారు.

ఆనాడు వారు తీసుకున్న ఆ కఠిన నిర్ణయం వల్లే... ఒకప్పుడు మురికిగా, విషతుల్యంగా ఉన్న థేమ్స్ నది నేడు అత్యంత స్వచ్ఛంగా మారింది. 'లండన్ తన తప్పుల నుంచి నేర్చుకుని తనను తాను పునర్నిర్మించుకుంది. అదే స్ఫూర్తితో మన మూసీ నదిని కూడా పునరుజ్జీవింపజేసి, భావితరాలకు ఓ జీవనదిగా అందించాలన్నదే మా తాపత్రయం.

బీజింగ్ లాంటి మెగా సిటీలలో కాలుష్యం పెరిగిపోవడంతో వారు 'బ్లూ స్కై ప్రొటెక్షన్ ప్లాన్' ) పేరిట ఓ అడుగు ముందుకేశారు. నగరాల మధ్యలో ఉన్న వేలాది భారీ పరిశ్రమలను నిర్ణీత గడువులోగా దూరంగా ఉన్న ఇండస్ట్రియల్ పార్కులకు తరలించారు. కేవలం... అయిదేళ్లలోనే అక్కడి మెగా సిటీస్ లో 30 శాతం నుంచి 40 శాతం వరకు కాలుష్యం తగ్గింది.

బ్రిటన్ ప్రభుత్వం, చైనా లాంటి దేశమే అంత కఠినంగా వ్యవహరించి సక్సెస్ అయినప్పుడు... మన రేపటి భాగ్యనగరం కోసం... మన పిల్లల కోసం రాజకీయాలను పక్కనపెట్టి అందరం ఏకమై కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించలేమా...?

ఎకనామిక్స్ లో 'ఎక్స్‌టర్నాలిటీస్' అంటే ఒకరు చేసే పని వల్ల పరోక్షంగా ఇతరులకు కలిగే నష్టం. దీనిని ఒక ఉదాహరణతో చెబుతాను:

ఒక పరిశ్రమ యజమాని కొన్ని కెమికల్ బేస్డ్ ప్రొడక్ట్స్ తయారు చేస్తూ రూ.కోట్లు ప్రాఫిట్ సంపాదిస్తున్నారు. ఆ లాభం నేరుగా ఆయన జేబులోకి వెళ్తుంది. ఇది ఆయన వ్యక్తిగత లాభం.

కానీ... అదే ఫ్యాక్టరీ వదిలే విష వాయువుల వల్ల చుట్టుపక్కల ఉన్న సామాన్యులకు శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ వస్తున్నాయి. ఆ రోగుల ఆసుపత్రి ఖర్చులు, మెడిసిన్ బిల్స్ ఎవరు కడుతున్నారు...? వాళ్ల కుటుంబాలు, లేదా ప్రభుత్వం.

అంటే ఇక్కడ జరుగుతున్నది ఏంటి...? లాభం యజమాని తీసుకుంటున్నాడు. కానీ... ఆ 'కాస్ట్ ఆఫ్ పొల్యూషన్ 'ను మాత్రం సామాన్య ప్రజలు భరిస్తున్నారు. దీనినే "నెగటివ్ ఎక్స్‌టర్నాలిటీ" అంటారు.

మా గవర్నమెంట్ పాలసీ ఏంటంటే.... మీరు ప్రాఫిట్స్ ను ఎర్న్ చేసుకోండి. బిజినెస్ ఇంకా డెవలప్ చేసుకోండి. కొత్తగా పెట్టుబడులు పెట్టండి. దానికి ప్రభుత్వపరంగా మా మద్దతు ఉంటుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

కానీ... ప్రజల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకోండి. ఈ ప్రజలే మీ కస్టమర్లు... మీ ప్రొడక్ట్ కన్స్యూమర్స్ అని మాత్రం మరిచిపోవొద్దు. అందుకే... మీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను ఓఆర్ఆర్ అవతల కల్పిస్తాం. నిర్భయంగా మీరు వెళ్లొచ్చు. మీ సమస్యలను పరిష్కరించేందుకు... మీతో చర్చించేందుకు... మీ సందేహాలను నివృత్తి చేసేందుకు మా ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉంది.

ఇక్కడ మనం మాట్లాడుతున్నది కేవలం కొన్ని ఫ్యాక్టరీల షిఫ్టింగ్ గురించి కాదు, హైదరాబాద్ నగరం ఎదుర్కొంటున్న "స్లో మోషన్ బయోలాజికల్ డిజాస్టర్ " గురించి. ఒక నగరం తన ఆర్థిక ఎదుగుదల కోసం తన ప్రజల ఊపిరితిత్తులను పణంగా పెట్టకూడదు. నేడు హైదరాబాద్ ఒక 'ఇకోలాజికల్ ఇంబ్యాలెన్స్ ' లో ఉంది. దీనిని సరిదిద్దే శస్త్రచికిత్స పేరే ఈ 'హిల్ట్' పాలసీ.

పారిశ్రామికీకరణ కంటే ప్రజల ప్రాణానికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఢిల్లీలో నివాస ప్రాంతాల మధ్య ఉన్న 168 ప్రమాదకర పరిశ్రమలను తరలించాలని ఇచ్చిన తీర్పు మనకు ప్రాతిపదిక.

కాలుష్యం చేసేవాడే దాని శుద్ధికి ఖర్చు భరించాలి. కానీ నగరంలో ఉన్న పరిశ్రమలు చేస్తున్న కాలుష్యానికి ప్రజలు తమ ఆరోగ్యంతో మూల్యం చెల్లిస్తున్నారు. ఈ అసమతుల్యతను తొలగించడమే 'హిల్ట్' ముఖ్య ఉద్దేశ్యం.

'హిల్ట్' పాలసీ ముఖ్యోద్దేశం.... కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించడం. నగరవాసులకు క్లీన్, హైజిన్ ఎన్విరాన్ మెంట్ ను అందించడం. మన పిల్లలకు... రేపటి తరాలకు స్వచ్ఛమైన గాలి, నీటిని అందించడం. దీనిపై అవగాహన లేకుండానే కొందరు కావాలని పనిగట్టుకుని 'పాలసీ' బయటకు రాక ముందే మాపై విమర్శలు చేయడం మొదలు పెట్టారు. ఇప్పటికీ అడ్డగోలుగా మాట్లాడుతూనే ఉన్నారు. బాధ్యత లేకుండా దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులైతే ప్రభుత్వం భూములను తక్కువ ధరకే మేం అమ్మేస్తున్నామంటూ మాపై బురద చల్లడం ప్రారంభించారు. మేమేం తక్కువ తిన్నామా అన్నట్లు... బీజేపీ నాయకులు కూడా వారి బాటలోనే నడిచారు.

2013లోనే అప్పటి మా ప్రభుత్వం నగరం లోపల ఉన్న రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించాలని 'మాండేట్' ఇవ్వడం జరిగింది. అయితే... ఆ తర్వాత అధికారంలోకొచ్చిన టీఆర్ఎస్(బీఆర్ఎస్) కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించకుండా మాటలతో కాలక్షేపం చేసింది.

లీజ్ ల్యాండ్స్ (ప్రభుత్వానికి పూర్తిస్థాయి హక్కులు కలిగిన భూములు... లీజ్ వ్యవధి 99 ఏళ్లు మాత్రమే)పై ప్రైవేట్ వ్యక్తులకు ఫ్రీ హోల్డ్ రైట్స్ ను కల్పించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం 29-08-2023న జీవో ఎంస్ 19ను తీసుకొచ్చింది. ప్రభుత్వ భూములపై ప్రైవేట్ వ్యక్తులకు హక్కులను కల్పించేందుకు తీసుకొచ్చిన ఈ జీవో వెనుక మతలబు ఏంటి...? దీనిపై బీఆర్ఎస్ నాయకులు ఎందుకు మాట్లడటం లేదు?

అంతకు ముందే 'గ్రిడ్' పాలసీ (తేదీ; 10-12-2020) పేరిట ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు అప్పటి ప్రభుత్వం ప్రయత్నించింది. మరి ఇప్పుడు మమ్మల్ని విమర్శిస్తున్న బీజేపీ నాయకులు అప్పుడు ఎక్కడికెళ్లారు..? ఎందుకు మాట్లాడలేదు...? మీ రెండు పార్టీల మధ్య ఉన్న దోస్తానా ఏంటి..?


నిపుణులతో చర్చించిన తర్వాతే.... క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకున్న తర్వాతే... డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ(సభ్యులు; ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు) ఈ 'హిల్ట్' పాలసీని రూపొందించింది. నిబంధనల మేరకు... అందర్నీ సంప్రందించిన తర్వాతే కన్వర్షన్ ఫీజును నిర్ణయించాం.

'హిల్ట్' పాలసీ విషయంలో మా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఈ పాలసీ కింద కన్వర్ట్ చేసే భూములు ప్రభుత్వానికి చెందినవి కావు. ఆ భూములు పరిశ్రమల యజమానులవే. ఆ ల్యాండ్స్ పై హోల్ అండ్ సోల్ రైట్స్ వారివే. ఈ విషయంలో కావాలనే పనిగట్టుకుని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు.

ఈ పాలసీ కింద భూముల కన్వర్షన్ 'స్వచ్ఛందం' మాత్రమే. తప్పనిసరి కాదు. ప్రభుత్వం ఎవర్నీ బలవంతపెట్టదు. ఎవరిపై ఒత్తిడి తీసుకరాదు. పైగా... ఇది కాలపరిమితితో కూడుకున్న పాలసీ. తమ భూములను కన్వర్షన్ చేసుకోవాలనుకునే పరిశ్రమల యజమానులు '6' నెలల్లోపు 'టీజీఐపాస్ ' పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోవాల్సి ఉంటుంది.

. మీరెన్ని విమర్శలు చేసిన మేం వెనక్కి తగ్గం. ప్రజలకు మంచి చేయడం ఆపం. ఆ స్థలాలను వీలైనంత మేరకు ప్రజలకు ఉపయోగడపడేలా అభివృద్ధి చేసి అందుబాటులోకి తెస్తాం.చాలా ఇండస్ట్రియల్ ఏరియాస్ లో ఖాయిలా పడ్డ పరిశ్రమలు, మూతపడిన పరిశ్రమల వల్ల ఆ స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయి. అలా వృథాగా మారిన స్థలాలను పునర్వియోగంలోకి తేవడమే లక్ష్యం.

టెక్నాలజీ రోజురోజుకీ మారుతోంది. అయినా... కొన్ని పరిశ్రమలు ఇంకా కాలం చెల్లిన టెక్నాలజీనే వినియోగిస్తు న్నాయి. ఫలితంగా పరిసరాల్లో కాలుష్యం పెరుగుతోంది. ఈ సమస్యను పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ పాలసీని రూపొందించాం.



# అశాస్త్రీయ విభజనను సరిదిద్దుతాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లను, జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు.

గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానురీతిలో మొక్కుబడిగా జరిగాయని, దీనివలన ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా తమను పొగిడినవారి కోసం ఒక విధంగా, పొగడని వారికోసం మరో విధంగా, తమ అదృష్ట సంఖ్యను ఊహించుకొని అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త మండలాలు, డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి వర్గం చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా నివేదిక తెప్పించి ఇదే శాసనసభలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని హామీ ఇచ్చారు.

# వార్డుల్లో బీజేపీ బలోపేతానికి కార్యాచరణ

- పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామ్ చంద్రర్ రావు అధ్యక్షతన సమావేశం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ్ చందర్ రావు అధ్యక్షతన మంగళవారం జీహెచ్ఎంసీ పరిధిలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ వార్డుల విస్తరణ అంశం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలతో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, అభ్యంతరాలపై.. అలాగే రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ఆధ్వర్యంలో



చేపట్టనున్న కార్యాచరణపై ఎన్. రామ్ చందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ సహా పార్టీకి చెందిన ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 50 ఎకరాల 'వర్సిటీ భూమిపై
# కాంగ్రెస్ సర్కారు కన్ను!

**- తెలంగాణలో మీ ప్రభుత్వం ఏం చేస్తోందో కనీసం అవగాహన ఉందా?**

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): ఇక్కడి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని లాక్కోవడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీస్తూ, తెలంగాణలో మీ ప్రభుత్వం ఏం చేస్తోందో మీకు కనీసం అవగాహన ఉందా అని ప్రశ్నించారు. విద్య, మైనారిటీల పక్షాన నిలబడతామని చెప్పే మీ పార్టీ విధానం ఇదేనా అంటూ ఆయన నిప్పులు చెరిగారు. గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పచ్చని అడవిని బుల్డోజర్లతో కూల్చివేసి, వన్యప్రాణులను పొట్టనబెట్టుకోవడం ద్వారా మీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీకి జాతీయ స్థాయిలో తలవంపులు తెచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆ అవమానకర ఘటన నుంచి పాఠాలు నేర్చుకోకుండా, ఇప్పుడు ఉర్దూ యూనివర్సిటీని లక్ష్యంగా చేసుకోవడం దారుణమన్నారు.

అకడమిక్ బ్లాక్‌లు, హాస్టళ్లు, భవిష్యత్ కోర్సుల కోసం కేటాయించిన భూమిని లాక్కోవడం అంటే వేలాది మంది విద్యార్థుల ఆశయాలను సజీవ దహనం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ఉన్న రియల్ ఎస్టేట్ దురాశను తీర్చడం కోసం విద్యాసంస్థల భూములను కబళించడం అత్యంత హేయమైన చర్య అని కేటీఆర్ విమర్శించారు.

విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వాటిని నాశనం చేసేలా వ్యవహరించడం సమర్థనీయం కాదని హితవు పలికారు. విద్య అనేది కేవలం ఒక రాజకీయం కాదని, అది దేశ భవిష్యత్తు అని ఆయన స్పష్టం చేశారు. ఈ అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ మౌనంగా ఉండబోదని, ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులకు అండగా నిలుస్తామని కేటీఆర్ ప్రకటించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య, అలాగే న్యాయస్థానాల్లోనూ ఈ అన్యాయంపై రాజీలేని పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.



# సుద్దాల శ్రీష్ణ పాల ఉత్పత్తిదారుల 2026
# క్యాలెండర్ ఘన ఆవిష్కరణ..

గుండాల వార్తవేదిక సూర్య జనవరి 06: గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి గుడి ఆధ్వర్యంలో శ్రీష్ణ పాల ఉత్పత్తిదారుల సహకారంతో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గ్రామ పెద్దల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. గ్రామ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు, పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులు గ్రామ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని, రైతులు-పశుపాలకుల కష్టపడి చేసే శ్రమ వల్లనే గ్రామం అభివృద్ధి బాటలో నడుస్తోందని తెలిపారు. ఇటువంటి క్యాలెండర్ ఆవిష్కరణలు సంఘ ఐక్యతను పెంపొందించి సామాజిక సేవాభావాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గడ్డమీది మహోదయ్ గౌడ్,ఉప సర్పంచ్ కాసం నాగేష్ గ్రామ పుర ప్రముఖులు పాల్గొని విజయవంతం చేశారు.





# జన నాయగన్... భగవంత్ కేసరికి కాపీయా?

విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ 1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.

# ది రాజాసాబ్ సినిమా రన్‌టైమ్ 3గంటలైనే

## సినిమా టిక్కెట్ల ధరల పెంపునకు దరఖాస్తు



మూడు గంటల రన్‌టైమ్. ప్రస్తుతం పాన్ ఇండియా కథలన్నీ కాస్త అటూ ఇటూగా ఇదే నిడివితో వస్తున్నాయి. ఈ విషయంలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఓ అడుగు ముందున్నారు. 'బాహుబలి' తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఇలాగే అలరించాయి. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ఆయన నటించిన హారర్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది రాజాసాబ్' కూడా అదే బాటలో పయనిస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9నఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రన్‌టైమ్ బయటకు వచ్చింది. 3 గంటలా 9 నిమిషాలతో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలో 'ది రాజాసాబ్' అలరించనుంది. సినిమాలో తల నరికే సన్నివేశానికి మాత్రం సెన్సార్ కట్ చెప్పింది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800, మల్టీప్లెక్స్‌లలో రూ.1000 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9న నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది.

త్వరలోనే దీనిపై సినిమాటోగ్రఫీ శాఖ అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రకటన రాగానే బుకింగ్స్ ఓపెన్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ సరసన ముగ్గురు కథానాయికలు మాళవిక మోహనన్, రిద్ధికుమార్, నిధి అగర్వాల్ నటిస్తుండగా, సంజయ్‌దత్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందించిన పాటలు ఇప్పటికే యువతను ఆకట్టుకుంటున్నాయి.

# ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే... నాచే సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు



తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. సంక్రాంతి రేసులో ప్రభాస్ ఈసారి ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది


**- నటి దీపికా పడుకొనె వెల్లడి**

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

# చిరు సినిమా టిక్కెట్ వేలం.... రూ.1.11లక్షలకు సొంతం

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా అమలాపురంలో ఈ సినిమా టికెట్‌ను ఒక అభిమాని వేలంపాటలో రూ.1.11లక్షలకు సొంతం చేసుకున్నారు. పట్టణంలోని వెంకటరమణ థియేటర్‌లో ఈ వేలంపాట జరగ్గా.. మెగా అభిమాని వెంకట సుబ్బారావు ఈ టికెట్‌ను దక్కించుకున్నారు. చిరంజీవి సరసన నయనతార కనిపించనున్న ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకోవడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీని ప్రీరిలీజ్ ఈవెంట్ జనవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.



# టాక్సిస్‌లో రుక్మిణీ వసంత్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి కనిపిస్తున్నారు.

ఇప్పటికే ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌ల లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు రుక్మిణి కూడా అందులో ఉన్నట్లు అధికారికమైంది. దీంతో ఇందులో నలుగురు హీరోయిన్స్ అయ్యారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.

# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**